అందరికీ అండగా ఉంటాం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 20 : అందరినీ ఆదుకుంటూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం శాస్త్రీపురం డివిజన్ పరిధిలోని ఇప్తా కాలనీలో ప్రధాన రహదారి పక్కన గుడి సెలు వేసుకుని రోడ్డు డివైడర్ పనులలో తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసిన వారిని ఆయన పలుకరించి తమకు మరో చోట స్థావరం కల్పిస్తామని, లేదా డబల్ బెడ్రూంలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధికొరకు ఇక్కడ ఏళ్లతరబడి ఉంటూ ప్రధాన రహదారికిరువైపుల చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారమన్నారు. బీఆర్ఎస్ డివిజన్ నాయకులు ముఖ్రమ్ ఖాన్ ఆధ్వర్యంలో వారు ఎమ్మెల్యేతో మాట్లాడారు. నాల్గవ సారి ఎన్నికల బరిలో ఉన్నానని మరో సారి గెలిపించాలని ఆయన కోరారు.

ఇప్తా కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

లక్ష మోజార్టీతో గెలిపిస్తాం

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 20: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను లక్ష మోజార్టీతో నాలుగోసారి గెలిపిస్తామని మల్కారం గ్రామ సర్పంచ్ మాధవి, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు యాదగిరిరెడ్డి దంపతులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ 2009 నుంచి వరుసగా జరిగిన ఎన్నికల్లో ఓటమి ఎరుగని నాయకుడిగా గెలుస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ ముందుకు సాగుతున్న ప్రకాశ్ గౌడ్‌ను నాలుగోసారి లక్ష ఓట్లు మోజార్టీతో గెలిపిస్తామని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు వివరించారు. ముఖ్యంగా రైతు బంధు పథకం ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌కు ఐక్యరాజ్యసమితిలో గుర్తింపు రావడం తెలంగాణకు గర్వకారణమని తెలిపారు. 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శంగా తయారు చేసిన తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని వివరించారు.

మల్కారం గ్రామ సర్పంచ్ మాధవి, బీఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షుడు యాదగిరిరెడ్డి దంపతులు

ప్రసాద్‌కు అక్కినేని-ఆకృతి పురస్కారం

తోటకూర ప్రసాద్‌కు అక్కినేని-ఆకృతి జాతీయ పురస్కారం ప్రదానం చేస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, సుధాకర్

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 20 : అమెరికాలోని తెలుగు సమాజానికి అండగా ఉంటూ స్వదేశంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న తోటకూర ప్రసాద్‌కు అక్కినేని-ఆకృతి జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేయడం సముచితమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆకృతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో దాదా సాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి మహోత్సవం సందర్భంగా అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కు అక్కినేని-ఆకృతి జాతీయ పురస్కార ప్రదాన కార్యక్రమం అమెరికాలోని డల్లాస్ నగరంలో శుక్రవారం నిర్వహించినట్లు ఆకృతి సుధాకర్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇనాక్ విచ్చేశారు. ఆకృతి అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆకెళ్ళ శ్రీనివాసరెడ్డి, వి. రాంభూపాల్‌రావు, ఇంద్రకరణ్, డాక్టర్ వర్ష, మోహన్, రవీందర్ పాల్గొన్నారు. తెలుగు గాయకులు చంద్రహాస్, ప్రభాకర్ కోట, లక్ష్మీ భారతి అక్కినేని చిత్రాలలోని మధురగీతాలను ఆలపించారు.

డీఈవో ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా కార్యక్రమంర్ల పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, టీఎస్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం భాస్కర్ – సుల్తాన్‌బజార్,అక్టోబర్ 20

మల్లేపల్లి ఐటీఐలో శుక్రవారం ఆయుధ పూజలు చేశారు. ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఐటీఐ శిక్షణాధికారి మన్నె బోయిన కృష్ణా యాదవ్ అన్ని ట్రేడ్‌లలో అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. **- సుల్తాన్‌బజార్,అక్టోబర్ 20**

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో శుక్రవారం అమ్మ వారి పూజలు, బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ సంధర్భంగా కమిషన్ అధికార,అనధికార సిబ్బంది,పోలీస్ సిబ్బందితో పాటు ఫిర్యాదుదారులు కమిషన్‌లో నిర్వహించిన పూజలలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మహిళా ఉద్యోగినులు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడారు. **- సుల్తాన్ బజార్,అక్టోబర్ 20**

ఢిల్లీ వెళ్లోచ్చేసరికి..ఇంట్లో చోరీ

సైదాబాద్, అక్టోబర్ 20 : ఢిల్లీ వెళ్లోచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగిన ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం.. సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీ గాంధీ పార్క్ సమీపంలో నివసించే శ్యాంసుందర్ రావు రిటైర్డు బ్యాంక్ అధికారి. నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. గురువారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి కన్పించాయి. దీంతో ఇంట్లోని వస్తువులను పరిశీలించగా బిరువాలో ఉన్న రూ.50వేలు, మూడు ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కన్పించకపోవటంతో వెంటనే బాధితుడు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంటి ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలకు ముసుగులు కప్పి, సీసీ కెమెరాల పుటేజ్ బాక్స్‌ను నీళ్ల బకెట్‌లో వేసి వేళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని సైదాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

పర్యావరణ సహిత థీమ్‌తో దుర్గామాత

తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ సహిత థీమ్‌తో కోల్‌కత్తాలోని కుమార్తులిలో రూపొందించిన పేపర్-పల్ప్ దుర్గామాత దేవత విగ్రహం ప్రథమంగా ఇక్కడ ఏర్పాటు చేయటం ప్రత్యేకమని డీఆర్‌డీవో చైర్మన్, సెక్రటరీ డాక్టర్ ఎస్వీ కామత్ అన్నారు. కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో టౌన్‌షిప్ కమ్యూనిటీ హాల్‌లో బెంగాలీ అసోసియేషన్ ఇన్ సౌత్‌ఈస్ట్ ఆఫ్ హైదరాబాద్ కృష్టి-గోష్టి దుర్గామాత ఉత్సవానికి డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్స్ (క్షిపణులు) డాక్టర్ రాజ బాబుతోపాటు ఆర్‌సీఐ, డీఎంఆర్ఎల్, డీఆర్‌డీఎల్, ఏఎస్ఎల్, డీఎల్‌ఆర్ఎల్ శాస్త్రవేత్తలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. **- సైదాబాద్, అక్టోబర్ 20**

ప్యూహాత్మక అవసరాలను బలోపేతం చేయాలి

మిధాని సందర్శించిన సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సెక్రటరీ డేనియల్

సైదాబాద్, అక్టోబర్ 20 : రక్షణ రంగంలో ప్యూహాత్మక అవసరాలను బలోపేతం చేయడం కోసం మిధాని అందిస్తున్న సహకారం గొప్పదని సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ సెక్రటరీ పి.డేనియల్ అన్నారు. శుక్రవారం కంచన్‌బాగ్‌లోని మిశ్ర దాతు నింగమ్ లిమిటెడ్ (మిధాని)ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 8టీ వీఐఎం న్యూ టైటానియం షాప్, 6000 టీ ఫోర్జ్ ప్రెస్ ప్లాంట్‌లోని అధునికీకరించిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిధాని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ ఝా మిధాని యొక్క సౌకర్యాలు, పని ప్రాంతాల గురించి వివరించారు. ప్లాంట్ సందర్శించిన అనంతరం 2023-సర్క్యులర్‌ల సంగ్రహంను పి. డేనియల్ విడుదల చేశారు. మిధాని యొక్క మేనేజ్‌మెంట్, విజిలెన్స్ విభాగాల ద్వారా చేపట్టిన విజిలెన్స్ కార్యకలపాలను ప్రశ్నించారు. వృతిపరమైన, వ్యక్తిగత జీవితంలో అవినీతిని నిర్మూలించే మార్గాల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పటంతోపాటు తన అనుభవాలను సీనియర్ అధికారులతో పరస్పర సంభాషణలతో వృత్తిపరమైన అంశాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మిధాని ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. గౌరీ శంకరరావు, ప్రొడక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ టి. ముత్తుకుమార్, డాక్టర్ ఉపేందర్ వెన్నం పాల్గొన్నారు.

మిధానిలో 2023-సర్క్యులర్ సంగ్రహంను విడుదల చేస్తున్న సీవీసీ సెక్రటరీ డేనియల్